క్లుప్తంగా

తహసీల్దార్‌కు అవార్డు ప్రదానం



తహసీల్దార్ శాంతిలక్ష్మికి జ్ఞాపిక, ప్రశంసాపత్రం అందజేస్తున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా

కాజులూరు: తహసీల్దార్ ఎ.శాంతిలక్ష్మికి అంబేడ్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అవార్డు ప్రదానం చేశారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో విధులు సక్రమంగా నిర్వర్తించిన పలువురు అధికారులను అభినందిస్తూ శుక్రవారం అమలాపురం గోదావరి భవన్‌లో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అభినందన సభ నిర్వహించారు. ఇందులో భాగంగా కాజులూరు మండల తహసీల్దార్ ఎ.శాంతిలక్ష్మిని శాలువాతో సత్కరించి జ్ఞాపిక, ప్రసంశాపత్రాన్ని అందజేశారు.

రాయవరం తహసీల్దార్‌కు..



కలెక్టర్ హిమాన్షు శుక్లా నుంచి ఉత్తమ సేవా పురస్కారం అందుకుంటున్న తహసీల్దార్ కృష్ణారావు

రాయవరం: సార్వత్రిక ఎన్నికల్లో ఉత్తమ సేవలు అందించిన రాయవరం తహసీల్దార్ ఆర్‌వీ కృష్ణారావు ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకున్నారు. అమలాపురంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ హిమాన్షు శుక్లా చేతుల మీదుగా తహసీల్దార్ కృష్ణారావు ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకున్నారు. కృష్ణారావును ఆర్ఐ పంపన రామారావు, వీఆర్వోలు అభినందించారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కపిలేశ్వరపురం: మండలంలోని అంగర విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకూ విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ట్రాన్స్‌కో రామచంద్రపురం ఆపరేషన్స్ ఈఈ వై.విజయానంద శుక్రవారం తెలిపారు. సబ్ స్టేషన్‌లో విద్యుత్ సరఫరా స్థాయి విస్తరణ పనుల నిమిత్తం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ సరఫరాను నిలిపి వేస్తున్నట్టు ప్రకటించారు. అంగర, కపిలేశ్వరపురం, వెదురుమూడి, నల్లూరు, కాలేరు, వడ్లమూరు, వల్లూరు, నిడసనమెట్ట, నేలటూరు, టేకి, శ్రీరామపురం గ్రామాల్లో సరఫరాకు అంతరాయం కలగనున్నట్టు విజయానంద తెలిపారు.

ఎంపీడీఓ కొండలరావుకు పురస్కారం



కలెక్టర్ చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకుంటున్న ఎంపీడీఓ కొండలరావు

కపిలేశ్వరపురం: సార్వత్రిక ఎన్నికల్లో ఉత్తమ సేవలు అందించిన కపిలేశ్వరపురం ఎంపీడీఓ ఏవీవీఎస్ఆర్ఎస్ కొండలరావును జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా సేవా పురస్కారంతో సత్కరించారు. అమలాపురంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం ప్రశంసాపత్రాన్ని అందజేసి సత్కరించారు. కాగా ఎంపీడీఓ కొండలరావుకు ఎంపీపీ మేడిశెట్టి సత్యవేణి, జెడ్పీటీసీ సభ్యుడు పుట్టపూడి అబ్బు, మండల పరిషత్ కార్యాలయ ఏఓ ఎంవీ ప్రకాష్, సిబ్బంది, ఎంపీటీసీ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

వీఐటీలో కాజులూరు విద్యార్థికి ఉచిత ప్రవేశం

కాజులూరు: ప్రతిష్టాత్మక వెల్లూర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (వీఐటీ)లో కాజులూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని కేత వేణుకి బీటెక్ ఉచిత సీటు లభించినట్టు కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ఎస్ శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం విద్యార్థికి కళాశాలలో జరిగిన అభినందన సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదివి అత్యధిక మార్కులు సాధించిన పలువురి విద్యార్థులను ఎంపిక చేసి అమరావతిలోని విట్ ద్వారా ఇంజినీరింగ్ కళాశాలలో నాలుగు సంవత్సరాలు ఉచిత విద్య అందిస్తుందన్నారు. వీఐటీలో ఉచిత సీటు సాధించిన విద్యార్థిని కేత వేణుకి కళాశాల సిబ్బంది. పలువురు గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

వైభవంగా బలుసులమ్మ తీర్థం

రాయవరం: స్థానిక బలుసులమ్మ తీర్థాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గ్రామ దేవతగా పూజలు అందుకుంటున్న అమ్మవారికి ఏటా జాతర, తీర్థం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. అందులో భాగంగా గ్రామానికి చెందిన భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ముఖ్యంగా మహిళలు తమ పసుపు కుంకాలు, పాడిపంటలు, పిల్లాపాపలను చల్లగా చూడాలని కోరుతూ అమ్మవారికి పిండి వంటలు, చీర, సారె నైవేద్యంగా సమరించారు. రాయవరం పరిసర గ్రామాల భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. కాగా గురువారం రాత్రి అమ్మవారి జాతరను వైభవంగా నిర్వహించారు. జాతర సందర్భంగా ఏర్పాటు చేసిన బ్యాండుమేళాలు, గరగనృత్యాలు వంటి సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి.



రాయవరంలో యోగాసనాలు వేస్తున్న ఫణికృష్ణారెడ్డి, విద్యార్థులు



కపిలేశ్వరపురం మండలం వల్లూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో యోగాసనాలు వేస్తున్న విద్యార్థులు



అర్తమూరులో సుబ్బిరెడ్డిని సత్కరిస్తున్న సర్పంచ్ అన్నపూర్ణ, భాస్కరరెడ్డి దంపతులు



రాయవరం జెడ్పీ హైస్కూల్లో నిర్వహించిన యోగా దినోత్సవంలో ప్రసంగిస్తున్న డీవైఈవో నరసింహ ఫణి

ఆసనాల సాధనతో సంపూర్ణ ఆరోగ్యం

- రామచంద్రపురం డీవైఈవో శ్రీపాద నరసింహఫణి
- ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

రాయవరం: రోజూ యోగా సాధన చేస్తే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని రామచంద్రపురం ఉప విద్యాశాఖాధికారి శ్రీపాద నరసింహఫణి అన్నారు. స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ప్రపంచ యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. పాఠశాల హెచ్ఎం వీఎస్ సునీత అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో డీవైఈవో నరసింహఫణి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోజు యోగా చేయడం అలవాటు చేసుకోవాలన్నారు. విద్యార్థి దశ నుంచే రోజూ గంటసేపు యోగా చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యంతో పాటుగా, మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. ఎంఈవోలు పి.రామలక్ష్మణమూర్తి, వై.సూర్యనారాయణ మాట్లాడుతూ హార్ట్ బీట్‌ను నియంత్రించడం, అధిక రక్తపోటు, గుండెపోటు, మధుమేహం, ఒత్తిడి స్థాయిని తగ్గించడం వంటి తీవ్రమైన అనారోగ్య సమస్యలకు యోగా పరిష్కారం చూపుతుందన్నారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు సామూహిక యోగాసనాలు వేశారు. పాఠశాల డ్రాయింగ్ టీచర్ లక్ష్మీకాంతం ఆధ్వర్యంలో విద్యార్థుల యోగాసనాల స్కిట్ ప్రదర్శన అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో సమగ్ర శిక్షా ఏఎంఓ పి.రాంబాబు, పాఠశాల పీడీ నల్లమిల్లి అప్పారెడ్డి, స్టాఫ్ సెక్రటరీ పడాల సత్యనారాయణరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



రాయవరంలో అలరించిన విద్యార్థుల యోగాసనాల స్కిట్

స్థానిక వేంకటేశ్వరస్వామి ఆలయంలో యోగాభ్యాసకులందరూ కలిసి యోగా డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ యోగా గురువు వెలగల ఫణికృష్ణారెడ్డి హాజరై మాట్లాడారు. సామాజిక దృక్పథంతో కొన్నేళ్లుగా గ్రామంలోను, పాఠశాలల్లోనూ ఉచితంగా చిన్నారుల నుంచి పెద్దల వరకూ ఉచితంగా యోగాసనాలు నేర్పిస్తున్నానన్నారు. అనంతరం ప్రత్యేక యోగాసనాలు వేశారు. సత్తి సుబ్బారెడ్డి, వెలగల సీతాదేవి, పడాల రాణి, వెంకటరెడ్డి, వెంకటేశ్వరరావు, పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం

మండపేట: క్రమం తప్పకుండా యోగా సాధన చేస్తే సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని మున్సిపల్ కమిషనర్ బొడ్డేపల్లి రాము అన్నారు. యోగా దినోత్సవాన్ని శుక్రవారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. వాసవీ నగర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పతివాడ నూక దుర్గారాణితో పాటు కమిషనర్ రాము కూడా పాల్గొన్నారు. స్థానిక కొనగళ్ల సత్యనారాయణ విజయకుమారి ధ్యాన మందిరంలో నిర్వహించిన యోగా దినోత్సవానికి యోగా అండ్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చింతా రామకృష్ణారెడ్డి అధ్యక్షత వహించారు. అలాగే డొక్కా సీతమ్మ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో బురుగుంట చెరువు వైఎస్సార్ పార్కులో యోగా దినోత్సవం నిర్వహించారు. యోగా శిక్షకుడు అబ్బాస్‌ను వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు కోన సత్యనారాయణ, బిక్కిన తాతబ్బాయి చౌదరి శాలువా కప్పి సత్కరించారు. అలాగే అయ్యప్ప స్వామి ఆలయం వద్ద గల యోగా సెంటర్‌లో యోగా గురువు పాతూరి రాధా కృష్ణ యోగా ద్వారా కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. ఆయన పలు యోగాసనాలు వేయించారు. కార్యక్రమాల్లో యోగాచార్య కురసాల సత్యనారాయణ, యోగ ప్రశిక్షక్ అంకం భాస్కర రావు, ధ్యాన మందిరం యోగా అసోసియేషన్ కార్యదర్శి తేతలి వెంకటరెడ్డి, కోశాధికారి మేకా శ్రీనివాస్, సభ్యులు సంకా శివాజీ, ఎస్‌వీవీఎస్ రెడ్డి, రిమ్మలపూడి ప్రసాద్, టి.రామకృష్ణ, పి. నాగేశ్వర రావు

అర్తమూరులో..

మండలంలోని అర్తమూరు పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ గొలుగూరి అన్నపూర్ణ అధ్యక్షతన యోగా దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన యోగా గురువు మేడపాటి సుబ్బిరెడ్డి యోగా సాధన ద్వారా మన శరీరానికి కలిగే ప్రయోజనాలను, యోగా ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం సర్పంచ్ అన్నపూర్ణ, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు గొలుగూరి భాస్కరరెడ్డి దంపతుల ఆధ్వర్యంలో సుబ్బిరెడ్డిని సత్కరించారు. పంచాయతీ కార్యదర్శి అనిల్‌కుమార్, ఎంపీటీసీ సభ్యురాలు మండా సుమలత, పంచాయతీ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కపిలేశ్వరపురం: మండలంలోని వివిధ గ్రామాల్లో శుక్రవారం యోగా డేని ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థల్లో యోగాసనాలు వేశారు. వ్యాయామోపాధ్యాయులు యోగా ప్రాధాన్యతను వివరించారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ మానసిక, శారీరక ఆరోగ్యం పరిరక్షణకు యోగాసనాలు ఉపకరిస్తాయన్నారు. రోజువారీ జీవితంలో యోగా ఒక భాగంగా భావించాలన్నారు. యోగాలోని శాస్త్రీయ అంశాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

రామచంద్రపురం: యోగాతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని రామచంద్రపురం సీనియర్ సివిల్ జడ్జి కె.వెంకటేశ్వరరావు అన్నారు. రామచంద్రపురం మండల లీగల్ సెల్ ఆధ్వర్యంలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. యోగా గురువు సీనియర్ న్యాయవాది గాడేపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో యోగాభ్యాసం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్. శారద, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వి.నాగేశ్వరరావు నాయక్, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు. కృత్తివెంటి పేర్రాజు పంతులు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో పీడీ జంపని రఘురాం ఆధ్వర్యంలో యోగా నిర్వహించారు. వైస్ ప్రిన్సిపాల్ ఎ.అరుణోదయ కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ కేసీ సత్యలత ఆధ్వర్యంలో పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ ఉపాధ్యక్షురాలు పి.లక్ష్మి నేతృత్వంలో యోగా దినోత్సవం నిర్వహించారు. వ్యాయామ ఉపాధ్యాయుడు వీరబాబు విద్యార్థులతో ఆసనాలు వేయించారు. చైతన్య ఉచిత యోగా సంస్థ వ్యవస్థాపకుడు తొగరు మూర్తి ఆధ్వర్యంలో పలు విద్యా సంస్థల్లో యోగా ఆవశ్యకతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.

అన్నాయిపేటలో..

రామచంద్రపురం రూరల్: అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని అన్నాయిపేట గ్రామ సచివాలయం వద్దసర్పంచ్ పెమ్మిరెడ్డి దొరబాబు ఆధ్వర్యంలో యోగాసనాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. యోగా గురువు పిల్లా వీరభద్రం, యోగా శిక్షకులు తోట శ్రీను, పోలిశెట్టి కృష్ణ, నందికోళ్ల బాబి, పాట్టిపోతుల శ్రీను యోగాతో కలిగే ప్రయోజనాలు వివరించారు. గత 2 సంవత్సరాలుగా యోగా శిక్షణ రోజూ నిర్వహిస్తున్నామని తెలిపారు.



గొల్లపాలెం జెడ్పీహైస్కూల్‌లో యోగాసనాలు వేస్తున్న ఎన్‌సీసీ విద్యార్థులు, క్రీడాకారులు



రామచంద్రపురం బార్ అసోసియేషన్ కార్యాలయంలో..

కె.గంగవరంలో..

కె.గంగవరం: మండలంలోని పలు గ్రామాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో శుక్రవారం ప్రపంచ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులతో పలు రకాల యోగాసనాలు వేయించారు. వారు మాట్లాడుతూ యోగా ఆసనాల ద్వారా ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకోవచ్చని, మనసు ఏకాగ్రతతో ఉంటుందని ఆయన విద్యార్థులకు వివరించారు. ప్రతి విద్యార్థి ప్రతి రోజు యోగాసనాలు వేయడం క్రమం తప్పకుండా చేయాలని ఆయన సూచించారు. మనస్సు, శరీరాన్ని ఏకం చేసి ఆరోగ్యాన్ని అందించే సాధనం యోగాయేనన్నారు.

కాజులూరులో..

కాజులూరు: యోగాసనాల సాధన ద్వారా మనిషి మెరుగైన ఆరోగ్యాన్ని, మానసిక ప్రశాంతతను పొందగలుగుతాడని మండల బీజేపీ యువమోర్చా అధ్యక్షుడు నిమ్మల రాజేష్ అన్నారు. ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం అధికారులు, నాయకులు, విద్యార్థులు యోగాసనాలు, సూర్య నమస్కారాలు నిర్వహించారు. కాజులూరులో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి పోలిశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలోనూ, గొల్లపాలెం జెడ్పీ హైస్కూల్‌లో ఎన్‌సీసీ ఆఫీసర్ జి.సునీల్‌కుమార్ ఆధ్వర్యంలోనూ స్థానికులు, విద్యార్థులు, క్రీడాకారులు యోగాసనాలు వేసి, సూర్య నమస్కారాలు నిర్వహించారు.



కృత్తివెంటి పేర్రాజు పంతులు జూనియర్ కళాశాలలో..



అన్నాయిపేట గ్రామ సచివాలయం వద్ద ..



పామర్రు ఉన్నత పాఠశాల వద్ద యోగాసనాలు వేస్తున్న విద్యార్థినులు

సర్టిఫికెట్ పడిపోయినది

10th క్లాస్ ఒరిజినల్ మార్క్సులిస్టు పడిపోయినది, Dr.B.R. అంబేద్కర్ కోనసీమ జిల్లా, రామచంద్రపురం పట్టణమునకు చెందిన ఆకుల చంద్రకళ, D/o. మునిస్వామి అను పేరిట గల 10th క్లాస్ ఒరిజినల్ మార్క్సులిస్ట్ జిరాక్స్ కాపీలను తీసుకొనుటకు వెళ్ళు చుండగా మార్గ మధ్యలో పడిపోయినది. దొరికిన వారు ఈ క్రింది అడ్రసుకు తెలియ చేయగలరు.

పోతుల చంద్రకళ, W/o. సత్యనారాయణ, డోర్ నెం.18-9-5, పోతుల వారి వీధి, రామచంద్రపురం. సెల్: 98496 50571

విజిలెన్స్ దాడుల్లో అక్రమ డీజిల్ పట్టివేత

కాజులూరు: మండలంలోని కోలంకలో యానం నుంచి అనధికారికంగా తరలిస్తున్న రూ.2 లక్షల 72 వేలు విలువజేసే 3200 లీటర్ల డీజిల్, టాటా ఐషర్ వ్యానును విజిలెన్స్, సివిల్‌సప్లయ్, రెవెన్యూ అధికారులు పట్టుకున్నారు. వివరాల్లోకి వెళ్లితే యానం, ద్వారపూడి రహదారిలో కోలంక వద్ద శుక్రవారం రాజమహేంద్రవరానికి చెందిన విజిలెన్స్, స్థానిక రెవెన్యూ, సివిల్‌సప్లయ్ అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. పెదపూడికి చెందిన కోరుకొండ కృష్ణ టాటా వ్యాన్ వాహనంపై 16 డ్రమ్ములతో డీజిల్ తరలిస్తూ పట్టుబడ్డాడు. పెదపూడిలోని తన యజమాని బొజ్జారపు శ్రీనివాస్ చేపల చెరువుల వద్ద ఆయిల్‌మోటారు ఇంజిన్ల ఇంధనం కోసం యానం నుంచి బిల్లులు లేకుండా డీజిల్ కొనుగోలు చేసినట్టు వ్యాన్ డ్రైవర్ కృష్ణ తెలపటంతో అధికారులు డీజిల్ డ్రమ్ములతో సహా వ్యానును సీజ్ చేసి గొల్లపాలెం పోలీసులకు అప్పగించారు. తనిఖీల్లో రీజినల్ విజిలెన్స్ ఎస్పీ కెఎస్ఎస్‌వీ సుబ్బారెడ్డి, విజిలెన్స్ అధికారులు జగన్నాథరెడ్డి, కిశోర్, శివ, సీఎస్‌డీటీ లక్ష్మీప్రసన్న, వీఆర్వో సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.



కోలంకలో యానం నుంచి అనధికారికంగా తరలిస్తున్న డీజిల్ వ్యాన్‌ను పట్టుకున్న అధికారులు

బడిఈడు చిన్నారులు బడిలోనే ఉండాలి

రాయవరం: బడి ఈడు పిల్లలందరూ బడిలోనే ఉండేలా ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని రామచంద్రపురం డీవైఈవో శ్రీపాద నరసింహఫణి అన్నారు. నేను బడికి పోతా ర్యాలీని శుక్రవారం ఆయన రాయవరంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా డీవైఈవో ఫణి మాట్లాడుతూ 6–14 వయసున్న బడి ఈడు చిన్నారులందరూ బడిలోనే ఉండాలన్నారు. చిన్నారుల చదువు హక్కును హరించే హక్కు ఎవ్వరికీ లేదన్నారు. మధ్యలో బడి మానేస్తున్న చిన్నారులను తిరిగి పాఠశాలలో చేర్పించేందుకే ఈ ప్రత్యేక కార్యక్రమం ప్రభుత్వం రూపొందించిందన్నారు. అనంతరం పాఠశాల హెచ్ఎం వీఎస్ సునీత ఆధ్వర్యంలో విద్యార్థులు చదువు ప్రాధాన్యతను వివరిస్తూ నినాదాలు చేస్తూ రాయవరం ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించారు.



నేను బడికి పోతా ర్యాలీలో అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు

ర్యాలీలో ఎంఈవోలు పి.రామలక్ష్మణమూర్తి, వై.సూర్యనారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'హెల్పింగ్ హ్యాండ్స్' చైర్మన్‌గా విఠల్‌రెడ్డి

కాజులూరు: హెల్పింగ్ హ్యాండ్స్ గ్రూప్ స్వచ్ఛంద సంస్థల చైర్మన్‌గా హైదరాబాద్‌కు చెందిన నాగార్జున విద్యాసంస్థల అధినేత జి.విఠల్‌రెడ్డి నియమితులయ్యారు. మండలంలోని ఆర్యావటానికి చెందిన ఎ.శ్రావణి ఆధ్వర్యంలో పలువురు సభ్యులు గత కొన్నాళ్ల క్రితం హెల్పింగ్ హ్యాండ్స్ పేరుతో స్వచ్ఛంద సంస్థను స్థాపించి రాష్ట్రవ్యాప్తంగా ఆపదలో ఉన్న పేదల సహకారానికి వైద్యసేవలు అందించటంలో విస్తృతం చేశారు. హెల్పింగ్ హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు పెట్టిన వాట్సాప్ పోస్టింగులు, ప్రతిక ప్రకటనల ద్వారా పలువురు రోగులకు హైదరాబాదు నుంచి విఠల్‌రెడ్డి ఆర్థిక సహకారాలు అందించి ఆదుకున్నారు. హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు చేస్తున్న సేవలను మెచ్చుకుంటూ తనకు సంస్థలో సభ్యత్వం ఇవ్వాలని విఠల్‌రెడ్డి కోరారు. అయితే ఆయనే సంస్థకు చైర్మన్‌గా ఉండాలని సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించడంతో శుక్రవారం గొల్లపాలెంలో జరిగిన సంస్థల సమావేశంలో విఠల్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించారు.



హెల్పింగ్ హ్యాండ్స్ గ్రూప్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న విఠల్‌రెడ్డి

ఉండూరులో అంగన్‌వాడీ పిలుస్తోంది..

రామచంద్రపురం రూరల్: ఆటపాటలతో విద్య, క్రమశిక్షణతో వ్యక్తిత్వ వికాసం అందించే అంగన్‌వాడీల్లో మీ చిన్నారులను చేర్పించాలంటూ ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జి.సూర్యావతి పిలుపునిచ్చారు. మండలంలోని ఉండూరు 242వ సెంటర్ వద్ద శుక్రవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ×అంగన్‌వాడీ పిలుస్తోంది× కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల్లో రూ.వేలు వసూలు చేసి అందించే ఎల్‌కేజీ, యూకేజీ విద్యలను అంగన్‌వాడీల ద్వారా ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అంగన్‌వాడీ కార్యకర్తలు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ చిన్నారులకు పౌష్టికాహారం అందిస్తూ విద్య అందించడం జరుగుతుందని తల్లిదండ్రులకు వివరించారు. ప్రతి తల్లిదండ్రులూ అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డేను ఉత్సాహంగా నిర్వహించారు. చిన్నారులకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీ, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



ఉండూరులో అంగన్‌వాడీ పిలుస్తోంది అవగాహన ర్యాలీ

'విద్యాప్రవేశ్' సమర్థవంతంగా అమలు చేయాలి

రామచంద్రపురం: ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటో తరగతి విద్యార్థుల్లో పూర్వ ప్రాథమిక విద్యను పరిచయం చేసే విద్యా ప్రవేశ్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని సమగ్ర శిక్ష అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ పిల్లి రాంబాబు ఉపాధ్యాయులకు సూచించారు. పట్టణంలోని ఇందిరా గాంధీ మున్సిపల్ ప్రైమరీ స్కూల్‌ను రాంబాబు శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యా ప్రవేశ్ కార్యక్రమ అమలు తీరును ఆయన పరిశీలించారు. ప్రధానోపాధ్యాయిని మీనాక్షి, ఉపాధ్యాయిని శైలజలు విద్యార్థులతో విద్యా ప్రవేశ్ కార్యక్రమం ద్వారా నేర్పించిన కృత్యాలు చేయించి చూపించారు. ఏఎంఓ రాంబాబు మాట్లాడుతూ 90 రోజుల పాటు ప్రత్యేక షెడ్యూల్ ద్వారా రోజుకు రెండు గంటల పాటు ఒకటో తరగతి విద్యార్థుల్లో అభ్యసనా సామర్థ్యాలను, వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించేలా రూపొందించిన కార్యక్రమాలను అమలు చేసి విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేయాలని ఉపాధ్యాయులను ఆదేశించారు.

పాడి రైతులకు అండగా ఉంటాం

కె.గంగవరం: గ్రామీణ ప్రాంత పాడి రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని హెరిటేజ్ విజయవాడ రీజినల్ జీఎం నాగ అప్పారావు అన్నారు. మండలంలోని అముజూరులో శుక్రవారం పాడిరైతులకు అవసరమైన సామగ్రిని ఉచితంగా అందించారు. ఆయన మాట్లాడుతూ పాడి రైతుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని, పశువుల సంరక్షణతో పాటు దాణా అందిస్తామన్నారు. దీంతో పాటు పాడి రైతులకు ఉచిత ఇన్సూరెన్సు అందిస్తామన్నారు. గ్రామీణ ప్రాంత పాడి రైతులు ఆర్థికంగా ఎదగడానికి వారి అభ్యున్నతికి తప్పకుండా సహకరిస్తామన్నారు.

నీట్ పరీక్ష రద్దు చేయాలంటూ ఏఐఎస్ఎఫ్ ఆందోళన

మండపేట: నీట్ పరీక్ష ఫలితాల్లో జరిగిన అక్రమాలపై సుప్రీం కోర్టు న్యాయమూర్తితో సమగ్ర విచారణ జరిపించి, అవసరమైతే ఆ పరీక్షను, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ)ని రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రవికుమార్ డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం మండపేట కలువ పువ్వు సెంటర్లో వందలాది విద్యార్థులు నిరసన తెలిపారు. నీట్ పరీక్షను రద్దు చేయాలంటూ నినాదాలు చేశారు. తక్షణమే ఎన్టీఏ విడుదల చేసిన ఫలితాలపై కేంద్ర ప్రభుత్వం స్పందించి మెడికల్ విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

GENERAL PUBLICATION

UNDER THE INSTRCTIONS FROM OUR CLIENT M/S. SHRIRAM FINANCE LTD., REGD OFFICE AT CHENNAI AND BRANCH OFFICE AT RAMACHANDRAPURAM, WE ISSUE THIS NOTICE TO THE GENERAL PUBLIC.

OUR CLIENT IS INTEND TO ADVANCE LOAN TO GUTTULA VEERRAJU SON OF POTHURAJU, RESIDENT OF VEDURUPAKA VILLAGE, RAYAVARAM MANDAL, EAST GODAVARI DISTRICT, Who agreed to create equitable mortgage relating to the under mentioned schedule property exclusively belongs to him. The public is here by informed that if anybody has got any objection in respect of the Mortgage of the schedule properties. Kindly contact under mentioned address within one week. Otherwise, same is treated as no objection.

SCHEDULE

EAST GODAVARI DISTRICT, RAYAVARAM MANDAL, SRO RAMACHANDRAPURAM village: VEDURUPAKA VILLAGE WITH IN VEDURUPAKA GRAMA PANCHAYATH AREA.

All the part and parcel of the vacant site, near the house bearing door no. 8-116, for an extent of 34 sq. yards = 28-56 sq. meters, situated in VEDURUPAKA VILLAGE WITH IN VEDURUPAKA GRAMA PANCHAYATH AREA, RAMACHANDRAPURAM MANDAL, with in THE EAST GODAVARI DIST. in R.S.NO. 482-11 bounded by

1st Item- East: 14-00 feet = Joint lane; West: 14-00 feet = 2nd item of this schedule; North: 21-00 feet = House belongs to Kanchi Veeranna; South: 21-00 feet = Joint lane for a width of 4 feet.

Within the above boundaries for an extent of 34 sq. yards = 28-56 sq. meters of RCC Dabha house with all doors, doorways, windows, roof, electric service connection, with all usual ways, pathways, water ways with all easementary rights ETC.

Ramachandrapuram, Dt. 21-06-2024

TANTRAVAHI SUBBA RAO B.Sc., B.L., R.V.G.SUBBA RAO B.Sc., B.L.,

ADVOCATES, RAMACHANDRAPURAM. PHONE: 99480 19399

GENERAL PUBLICATION

UNDER THE INSTRCTIONS FROM OUR CLIENT M/S. SHRIRAM FINANCE REGD OFFICE AT CHENNAI AND BRANCH OFFICE AT RAMACHANDRAPURAM, WE ISSUE THIS NOTICE TO THE GENERAL PUBLIC.

OUR CLIENT IS INTEND TO ADVANCE LOAN TO KONTHADA VEERA VENKATA SATYANARAYANA SON OF APPA RAO, RESIDENT OF VEDURUPAKA RAYAVARAM MANDAL, EAST GODAVARI DIST who agreed to create equitable mortgage relating to the under mentioned schedule properties exclusively belongs to them.

The public is here by informed that if anybody has got any objection in respect of the Mortgage of the schedule properties. Kindly contact under mentioned address within one week. Otherwise same is treated as no objection.

[illegible]

GENERAL PUBLICATION

[illegible]